ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – ప్రభుత్వ సహాయ కార్యదర్శుల సాధారణ పూల్ - విభాగాధికారులు మరియు వ్యక్తిగత కార్యదర్శిలకు తాత్కాలిక ప్రాతిపదికన ప్రభుత్వ సహాయ కార్యదర్శిలుగా పదోన్నతి, నియామకములు మరియు బదిలీలు – ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య :869 , తేదీ: 22-4-2019.

పరిశీలించండి:

1. జీ.ఓ.ఎం.ఎస్. సంఖ్య.43, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 08.04.2019.
2. జీ.ఓ.ఎం.ఎస్. సంఖ్య.44, సాధారణ పరిపాలన (ఎస్.సి- ఎఫ్) శాఖ, తేదీ: 08.04.2019.
3. రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ యు.ఓ. నోట్ సంఖ్య TRB01-OPE/15/2019-OP-2, తేదీ:17.04.2019.

***

ఉత్తర్వులు:

1996 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మరియు అధీన సేవల నియమముల నందలి 10(ఎ) నియమము ప్రకారము క్రింది విభాగాధికారులు మరియు ప్రభుత్వ కార్యదర్శి యొక్క వ్యక్తిగత కార్యదర్శిలను తాత్కాలికముగ, ప్రభుత్వ సహాయ కార్యదర్శులుగ పదోన్నతి చేయుచూ వేతన శ్రేణి రూ. 46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970-2160-91450-2330-98440లో వారి కెదురుగా పేర్కొనిన శాఖలో నియమించడమైనది :

క్రమ సంఖ్య	విభాగాధికారి పేరు శ్రీ / శ్రీమతి	ప్రస్తుతం పని చేస్తున్న శాఖ	ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదోన్నతిపై కేటాయించిన శాఖ
1	2	3	4

విభాగాధికారుల **వరుస :**

1	బి. వెంకటసుబ్బమ్మ	పాఠశాల విద్యా శాఖ	ప్రణాళిక శాఖ
2	వి. బ్రమరాంబ	సాధారణ పరిపాలన (ఎస్.సి.) శాఖ	వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
3	వి. ఎన్ .ఇందిర	వ్యవసాయ మరియు సహకార శాఖ	వ్యవసాయ మరియు సహకార శాఖ
4	పి. విజయ మాధవి	సాంఘిక సంక్షేమ శాఖ	పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ
5	వి. సత్య కుమారి	జలవనరులు శాఖ	అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ
6	డి. ప్రకాశ రావు	వ్యవసాయ మరియు సహకార శాఖ	సాధారణ పరిపాలన శాఖ
7	సి. రామ రావు	సాధారణ పరిపాలన (ఎస్.సి.) శాఖ	సాధారణ పరిపాలన శాఖ
8	పి. శ్రీ దేవి	అటవీ శాఖ	రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ
9	ఎస్. హనుమంత రావు	ఉన్నత విద్యా శాఖ	వెనుకబడిన తరగతుల శాఖ
10	సి. వినయ శ్రీనివాస్	ప్రణాళిక శాఖ	రెవిన్యూ శాఖ
11	ఎస్ .ఆంజనేయులు	సాధారణ పరిపాలన (ఎస్.సి.) శాఖ	కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ
12	పి. శ్రీనివాస రావు	సాధారణ పరిపాలన(రాజకీయ) శాఖ	సాధారణ పరిపాలన శాఖ
13	ఆర్. రాధాకృష్ణ పాత్రో	సాంకేతిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచారశాఖ	సాంకేతిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార శాఖ **(** ఒక ప్రభుత్వ సహాయ కార్యదర్శి పోస్టును అంతరంగిక (Home) శాఖ నుండి సాంకేతిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార శాఖకు కేటాయించడమైనది **)**

(త్రిప్పి చూడండి)

1	2	3	4

వ్యక్తిగత కార్యదర్శి వరుస :

14	కె. స్వర్ణ లత	పాఠశాల విద్యా శాఖ	పాఠశాల విద్యా శాఖ

2 . పైన పేర్కొనిన పదోన్నతులు పూర్తిగ తాత్కాలికము. ఎటువంటి నోటిసులు లేకుండా, కారణములు తెలుపకుండా, ఏ సమయమునైననూ పదోన్నతులు పొందిన పై అధికారులను తిరిగి విభాగాధికారులు మరియు ప్రభుత్వ కార్యదర్శి యొక్క వ్యక్తిగత కార్యదర్శిగ నియమించు అధికారము ప్రభుత్వమునకు కలదు. గౌ. ఆం. ప్ర. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, గౌ. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, గౌ. భారత సర్వోన్నత న్యాయస్థానములందు వ్యాజ్యములు ఉన్నచో, వాటి తుది ఉత్తర్వులకు లోబడి ఈ పదోన్నతులు ఉండును.

3 . పేరా (1) లో పదోన్నతులు పొందిన విభాగాధికారులు మరియు ప్రభుత్వ కార్యదర్శి యొక్క వ్యక్తిగత కార్యదర్శి ఈ ఉత్తర్వులు అందిన 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు ప్రభుత్వ సహాయ కార్యదర్శులుగ విధులలో చేరవలెను. అవ్విధముగ విధులలో చేరని అధికారి యొక్క పదోన్నతి మరియు నియామకము దానంతటది రద్దగును మరియు ఆ అధికారి పేరు ఆమోదిత జాబితా నుండి తొలగింపబడును. జి.ఒ.ఎం ఎస్ సంఖ్య.145, సాధారణ పరిపాలన (సేవలు-డి) శాఖ, తేది.15-06-2004 నందలి నిబంధనల మేరకు, ప్రస్తుత ప్యానల్‌లో ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి నియామక హక్కునూ, వారు కోల్పోవుదురు.

4. పై పదోన్నతులు మరియు నియామకాల ఉత్తర్వులకు అనుగుణముగా, ఈ క్రింది బదిలీలు మరియు నియామకాలు జారీచేయబడినవి :

(i) రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ వారిచే అప్పగించబడిన శ్రీ ఎం. ఏడుకొండలు, ప్రభుత్వ సహాయ కార్యదర్శి గారిని గృహ నిర్మాణ శాఖలో నియమించడమైనది.

(ii) ఇంధన, మౌలికవసతులు మరియు పెట్టుబడుల శాఖ నుండి ఒక ప్రభుత్వ సహాయకార్యదర్శి పోస్టును పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖకు, డిపుటేషన్ మీద అమరావతి అభివృద్ధి సంస్థలో పనిచేయుచున్న శ్రీ టి. ఆర్. బి. జి. గంగ రాజు, ప్రభుత్వ సహాయ కార్యదర్శి గారి కొరకు కేటాయించడమైనది.

5. పై ఉత్తర్వులకు అనుగుణంగా సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకొని, నివేదికలు పంపగలరు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయదమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

సంభందిత అధికారులుకు (ఆయా శాఖల ద్వారా),
సంభందిత శాఖలకు,
సాధారణ పరిపాలన (ఏ.వి.-1 / క్లెయిమ్స్ / సిబ్బంది /ఎస్.సి.-డి) శాఖ వారికి,
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం, విజయవాడవారికి,
ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము, వెలగపూడి వారికి,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి వ్యక్తిగత సిబ్బందికి,
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారి వ్యక్తిగత సిబ్బందికి.

ఎస్.ఎఫ./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి(అ.గో.)